**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.11-11-2017.**

# విజయవాడ సిటీ  ట్రాఫిక్ పోలీస్ ఆద్వర్యంలో హెల్మెట్ డ్రైవ్

# హెల్మెట్ లేకుండ రెండవ సారి పట్టుబడిన వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్-2, శ్రీ క్రాంతీ రాణా టాటా ఐ.పి.ఎస్ గారి ఆద్వర్యంలో విజయవాడ నగరంలోని వివిద కూడళ్ళనందు ట్రాఫిక్ పోలీసు అదికారులు మరియు ట్రాఫిక్ సిబ్బందితో వాహనదారులపై హెల్మెట్ డ్రైవ్‌ను నిర్వహించడం జరుగుతుంది.

ఇందులో భాగంగా హెల్మెట్ లేకుండా వాహనాలను నడుపుతున్న వారిని ఆపి హెల్మెట్ ధరించాలని హెల్మెట్ యొక్క ఆవశ్యకతను గత కొంతకాలంగా తెలియజేయడం జరిగింది. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్‌ను ధరించుట వలన తమ ప్రాణాలు రక్షించు కోవచ్చునని మరియు రోడ్ నింబందనలను పాటించి తమ గమ్య స్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని పదే పదే ట్రాఫిక్ అధికారులు మరియు లా అండ్ ఆర్డర్ సిబ్బంది తెలియజేశారు. అదేవిదంగా రెండవ సారి హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేస్తు పట్టుబడితే వారి వాహనాలను సీజ్‌చేయడంతో పాటు వారి లైసెన్స్ రద్దు చేయబడుతుంది అని వారికి గత కొంత కాలంగా తెలియచేయడమైనది.

ఈ కార్యక్రమంలో ది.11.11.2017 తేదిన ఉదయం 11.00 గంటల నుండి 01.00 గంటలవరకు మరియు సాయంత్రం 03.00 గంటల నుండి 05.00 గంటల వరకు విజయవాడ నగరంలోని వివిద ప్రాంతాలైన 1) రామవరప్పాడు రింగు, 2) బెంజ్ సర్కిల్, 3) వెటర్నరీ జంక్షన్, 4) సీతన్నపేట గేటు, 5) ఆటోనగర్ సెంటర్, 6) మహానాడు జంక్షన్, 7) ఆర్‌టిఎ జంక్షన్, 8) గద్దబోమ్మ సెంటర్, 9) సితారా సెంటర్, 10) చుట్టుగుంట సెటర్‌ల వద్ద  ట్రాఫిక్ అధికారులు మరియు ట్రాఫిక్ సిబ్బందితో వాహనదారులపై హెల్మెట్ డ్రైవ్‌ను నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా గత కొంత కాలంగా జరుగుతున్న హెల్మెట్ డ్రైవ్‌లో భాగంగా హెల్మెట్ లేకుండా వాహనాలను నడుపుతూ రెండవ సారి పట్టుబడిని **మొత్తం.**53 మంది వాహనదారులను ఆపి వారి డ్రైవింగ్ లైసెన్స్‌ను సీజ్‌చేసి, వారి డ్రైవింగ్ లైసెన్స్ క్యాన్సిలేషన్ నిమిత్తం విజయవాడ ఆర్.టి.ఎ అధికారికి పంపడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎ.డి.సి.పి శ్రీ టి.వి.నాగరాజు గారు, ట్రాఫిక్-1 ఏ.సి.పి శ్రీ టి.మురళీకృష్ణ గారు, ట్రాఫిక్-2 ఏ.సి.పి శ్రీ డి.శ్రావణ్ కుమార్ గారు,  ట్రాఫిక్-3 ఏ.సి.పి శ్రీ ఎమ్.వెంకటేశ్వర్లు గారు, మరియు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గోన్నారు.

-- xx --